ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.03.06.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రవ్యాప్తంగా రెండవ దశ భూభారతి రెవెన్యూ సదస్సులు ఈ రోజు ప్రారంభమయ్యాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలో లాంఛనంగా ఈ సదస్సును ప్రారంభించారు.
2. మారుతున్న కాలానికి, పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
3. మిస్ వరల్డ్ 2025 పోటీల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10 కోట్ల రూపాయలు మాత్రమే వెచ్చించినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.
4. ఐపీఎల్ క్రికెట్ ఫైనల్ టైటిల్ కోసం ఈ రాత్రి అహ్మదాబాద్ నరేంద్రమోదీ అంతర్జాతీయ స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు తలపడతాయి.

--------------------

**REVENUE MEETING**

రాష్ట్రవ్యాప్తంగా రెండవ దశ భూభారతి రెవెన్యూ సదస్సు లు ఈ రోజు ప్రారంభమయ్యాయి. ఈ నెల 30 వరకు అన్ని మండలాల్లో ఈ సదస్సులు జరుగుతాయి. ఈ సందర్భంగా తహశీల్దార్ల నేతృత్వంలోని రెవెన్యూ బృందాలు ప్రతి రెవెన్యూ గ్రామానికి వెళ్లి, దరఖాస్తులను స్వీకరిస్తాయి. ఆయా ప్రాంతాల్లో భూ సమస్యలను పరిష్కరిస్తాయి. ఈ సంవత్సరం ఏప్రిల్ 14 నుండి భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టి భూ పరిపాలన ప్రక్రియను వికేంద్రీకరించడం ప్రజాస్వామ్యీకరించడం

ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని - రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

**PTC/KMM**

------------------------

**ఖమ్మం జిల్లా**

దేశానికే తలమానికంగా భూ భారతి రెవెన్యూ చట్టాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించిందని, పేద ప్రజలకు చుట్టంగా భూ భారతి చట్టం పనిచేస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఈ రోజు ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం, ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని భట్టి విక్రమార్క - మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భట్టి విక్రమార్క.... నక్షాలు లేకుండా రాష్ట్రంలో 413 గ్రామాలలో దశాబ్దాల కాలంగా పాలన సాగుతోందని, ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు భూ భారతి చట్టం తీసుకొని వచ్చినట్లు చెప్పారు.

**పీటీసీ/ఖమ్మం**

-------------------

**పొన్నం ప్రభాకర్**

మారుతున్న కాలానికి, పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానానికి ఎదిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్, బేగంపేట్ లో ఈ రోజు నిర్వహించిన ఒక కార్యక్రమంలో బీసీ గురుకులాలు, హాస్టళ్లలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ,వారి తల్లిదండ్రులకు వారి ప్రాంతానికి రాష్ట్రానికి పేరు తెచ్చారని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు పోటీ ప్రపంచంలో నెగ్గేలా విధానపరమైన మార్పులను అవగతం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం పిల్లలకు

ప్రోత్సాహించి  వాళ్ళకి మంచి పౌష్టిక ఆహారం అందించడానికి 40 శాతం మెస్ చార్జీలు 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచిందని అన్నారు.విద్యార్థులు ఉన్నత స్థానాలు సాధించి రైసింగ్ తెలంగాణ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**PN**

---------------------------

**JUPALLY**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మిస్ వరల్డ్ 2025 పోటీపై ప్రతిపక్ష పార్టీల విమర్శలను - రాష్ట్ర పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణరావు ఖండించారు. ప్రతిపక్ష పార్టీలు నిరాధారమైన ఆరోపణలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి... మిస్ వరల్డ్ పోటీల కోసం ఖర్చు చేసిన 31 కోట్ల రూపాయలలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందని అన్నారు. 21 కోట్ల రూపాయలు స్పాన్సర్‌షిప్ ద్వారా వచ్చాయని అన్నారు. ప్రభుత్వం మిస్ వరల్డ్ పోటీలను ఘనంగా నిర్వహించిందని, ప్రతిపక్ష పార్టీలు తమ ఆరోపణలను ఉపసంహరించుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ప్రపంచ దేశాలను ఆకర్షించిందని, రాష్ట్ర పర్యాటకం, సంస్కృతిని ప్రోత్సహించిందని మంత్రి చెప్పారు.

**MSL**

---------------------

**నల్లగొండ జిల్లా**

వచ్చే మూడేళ్ళలో  విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయమని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం  వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఏ జానయ్య తెలిపారు. ఇందుకుగాను 430 మంది వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల పర్యవేక్షణలో నాణ్యమైన విత్తనాలను రూపొందించి వాటిని రాష్ట్రంలోని 11 వేల రెవెన్యూ గ్రామాలలోని 40 వేల మంది రైతులకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**పీటీసీ/నల్గొండ**

---------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------

**DRI**

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు న్యూఢిల్లీలోని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ప్రధాన కార్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్మలా సీతారామన్... మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అక్రమ వ్యాపారం వంటి ముప్పుల నుండి దేశాన్ని రక్షించడంలో DRI ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. దేశ జాతీయ భద్రతా వ్యవస్థలో DRI ఒక రక్షణ కవచంగా నిలుస్తుందని అన్నారు.

**NSD/DESK**

--------------------

**మహబూబ్ నగర్ - దివ్యాంగులు**

మహబూబ్ నగర్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆలింకో, మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగులకు అవసరమైన పరికరాల ఉచిత పంపిణీ కోసం అర్హులను ఎంపిక చేసేందుకు జిల్లా కేంద్రంలో దివ్యాంగుల అవయవ చలన పరికరాల గుర్తింపు శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళ శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి జరీనా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

**Byte: జిల్లా మహిళ శిశు సంక్షేమ దివ్యాంగుల శాఖ అధికారి జరినా**

**పీటీసీ/మహబూబ్ నగర్**

------------------------

**ఆసిఫాబాద్ జిల్లా - యోగా**

యోగాతో ఆరోగ్య సంరక్షణ సాధ్యమవుతుందని ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన జిమ్ నిర్వహకుడు ఖాండ్రే విశాల్ అన్నారు. ఈనెల 21వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ విశాల్... ప్రస్తుతం పెరుగుతున్న ఉరుకులు పరుగుల జీవితంలో ప్రతిరోజు వ్యాయామం చేయడం ఎంతో ముఖ్యమన్నారు.

**------------- బైట్ ఖాండ్రే విశాల్ ----------**

**పీటీసీ/ఆసిఫాబాద్**

----------------------

**నిర్మల్ జిల్లా**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని నిర్మల్ జిల్లా - కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. లక్ష్మణచందా మండలం - కనకాపూర్, నిర్మల్ గ్రామీణ మండలం -అక్కపూర్‌లో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు.

**పీటీసీ/నిర్మల్**

------------------

**IPL FINAL**

ఐపీఎల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో జరుగుతుంది. టైటిల్ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు తలపతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. చండీగఢ్‌లో జరిగిన క్వాలిఫయర్ - 1లో ఆర్‌సీబీ జట్టు 8 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ జట్టును ఓడించి నేరుగా ఫైనల్స్ కు చేరుకుంది. క్వాలిఫయర్-2 లో ముంబై ఇండియన్స్ జట్టును ఓడించి పంజాబ్ కింగ్స్ జట్టు ఫైనల్ కు చేరుకుంది.

**NSD**

-----------------------

**యాదాద్రి భువనగిరి**

ఆసియా కప్ భారత అర్చేరీ జట్టుకు జాతీయ కోచ్ గా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన - దేప క్రాంతి కుమార్ ఎంపికయ్యారు. ఈ నెల 15 నుంచి 20 వరకు సింగపూర్ లో జరిగే ఆసియా కప్ పోటీల్లో పాల్గొనే భారత విలు విద్య జట్టుకు క్రాంతి కుమార్ కోచ్ గా ప్రాతినిధ్యం వహిస్తారు.

**------------ బైట్ క్రాంతి కుమార్ ----------**

తెలంగాణలోని ఒక కుగ్రామానికి చెందిన తనను జాతీయ స్థాయిలో కోచ్ గా ఎంపిక చేయడం పట్ల క్రాంతి కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

**పీటీసీ/యాదాద్రి భువనగిరి**

---------------------------

**WEATHER**

తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్ కర్నూల్ జిల్లాలకు రాబోయే 24 గంటల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

**PN**

------------------------

**జనగామ జిల్లా**

జనగామ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ సెలక్షన్లు - జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ఇండోర్ స్టేడియంలో రేపు, ఎల్లుండి నిర్వహిస్తామని బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపగోని సుగుణాకర్, హనుమంతరావు తెలిపారు. 13 ఏళ్లలోపు బాలబాలికలకు సింగిల్స్ , డబుల్స్ లలో, 15 ఏళ్ల నుండి 19 బాలబాలికలకు సింగిల్స్, డబుల్స్, మిక్స్డ డబుల్స్ లలో పోటీలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొంటారని చెప్పారు.

పీటీసీ/జనగామ

-----------------------------

ఎండ్

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 3rd JUNE, 2025**

**SDP:HR** **(Released at 16:37)** **PAGE NO: 01**

**IPL FINAL:** Indian Premier League (IPL) 2025 is all set to for a final match today as Royal Challengers Bengaluru and Punjab Kings will clash for the title at Narendra Modi Stadium in Ahmedabad. The match will begin at 7:30 PM. In a battle of titans, the Rajat Patidar-led RCB will hold an advantage over their opponents as they thrashed the Punjab Kings by eight wickets in Qualifier one in Chandigarh to seal the direct entry to the final. NSD 6

**MIM:** All India Majlis-e-Ittehadul Muslimeen (AIMIM) president Asaduddin Owaisi arrived in Hyderabad today as the Operation Sindoor delegate returned after concluding a diplomatic visit to Algeria, Saudi Arabia, Kuwait and Bahrain. The delegation led by BJP MP Baijayant Panda aimed to strengthen international cooperation against terrorism and present India's firm stance on cross-border threats. The delegation wrapped up its four-nation tour yesterday. WAZEED 6

**WEATHER:** Light to moderate rain or thunder showers very likely to occur at isolated places over Telangana. Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Rangareddy, Hyderabad, Medchal Malkajigiri

and Nagarkurnool of Telangana in the next 24 hours. A yellow alert has been issued to the districts. PN 5

**<u>REVENUE MEETING:</u>** The next phase of the Revenue Sadassu (Revenue Meetings) began today across the State. The Meetings continue till June 30 across all mandals at the 'People's Doorstep'. During Revenue Sadassus revenue teams, led by Tahsildars, will travel to each revenue village, accepting applications and resolving issues on the site. The Revenue officials will resolve land disputes with empathy and fairness. The Revenue Minister Ponguleti Srinivas Reddy said the introduction of the Bhu Bharati Act from April 14 this year was aimed at providing a permanent solution to land disputes by decentralizing and democratizing the land administration process. In Khammam district, Deputy Chief Minister along with Ministers Tummala Nageshwara Rao and Ponguleti Srinivas Reddy formerly launched the Revenue Sadassus in Mulugumadu village in the district today. Speaking on the occasion Deputy chief Minister said the people's government has brought out the Bhu Bharathi Act to help poor to resolve land disputes easily. He said people in all 413 villages will get permanent solution for all land disputes. PTC/KMM



**<u>KVK</u>**: Union Minister for Agriculture Shivraj Singh Chouhan interacted with farmers at the Krishi Vigyan Kendra (KVK) at Narayangaon Taluka in Pune in Maharashtra, today on the sixth day of Viksit Krishi Sankalp Abhiyan. Speaking on the occasion, Union Minister Shri Chouhan urged Agriculture Department scientists to go to the fields and interact with farmers to understand their problems. Underscoring the aims of Viksit Krishi Sankalp Abhiyan, The Minister stated that

a Viksit Bharat cannot be brought about without development in the agriculture sector and prosperity of farmers. Hence, the agricultural sector has to be developed. He said the scientists cannot just work in laboratories and added scientists and farmers have to interact for benefits of the sector. PIB 10

**URBAN ADDA:** Union Youth Affairs and Sports Minister Mansukh Mandaviya today inaugurated Urban Adda 2025, a three-day conclave aimed at uniting young voices, experts, and leaders to forge sustainable urban futures. Speaking on the occasion, Dr Mandaviya called cycling the best form of exercise which not only keeps people healthy but also helps in environmental sustainability highlighting it as a solution for pollution. During the event, the Minister also launched two publications named Cycling, Children and Cities, authored by Dr. Bhairavi Joshi and Road to Cycle2School, authored by Dr. Bhairavi Joshi and Ar. Kush Parikh. The Minister further said that Sundays on Cycle initiative has become a nationwide movement for promoting Fit India. He urged everyone to cycle everyday and contribute towards Viksit Bharat by 2047. NSD 11

**DRI:** Union Finance and Corporate Affairs Minister Nirmala Sitharaman today inaugurated the new building of the Directorate of Revenue Intelligence (DRI) Headquarters in New Delhi. Addressing the gathering, the Finance minister said that the Directorate of Revenue Intelligence is the key guardian of the national economic frontier. Highlighting DRI's role in protecting the nation from threats like smuggling, drug trafficking, or illicit trade, Ms. Sitharaman said DRI constitutes a bulwark in India's national security apparatus. Sitharaman said it is to be stopped by the DRI and then coordinated with the State police. NSD/DESK 8

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 3rd JUNE, 2025**

**JUPALLY:** The State tourism minister has dismissed the opposition parties' criticism of the government over the organization of the Miss World pageant 2025. He alleged that the opposition parties are misleading the people with baseless allegations. Speaking at a press conference in Hyderabad today, the minister said the State government had spent only 10 crore rupees of the total expenditure of 31 crore rupees incurred for the Miss World pageant. He said that 21 crore rupees has been received through sponsorship. The Minister demanded that opposition parties to withdraw its allegations when the government has conducted the Miss world even in a grand manner. The Minister said the event attracted countries from all over the world and promoted tourism and culture of the State. MSL(BYTE)

**KISHAN:** Union Coal Mines Minister G Kishan Reddy has directed the officials to immediately resolve the problems faced by the people in various slums of Secunderabad Lok Sabha constituency like drinking water, electricity, community halls, roads and drainage. The Minister represents Secunderabad Lok Sabha constituency. The minister met members of various associations and residents of various slums in his constituency of Jubilee Hills, Vengal Rao Nagar and segments and inquired about their problems. Speaking to the media on the occasion, the minister said that even in villages, there was a tradition of installing new lights as soon as the street lights were gone. However in Hyderabad, which claims to be a global city, the fact that street lights are not installed on time is a reflection of the government's performance. He lamented 70 percent of the revenue come from Hyderabad city however, there is no infrastructure development of the city. MSL

**ALL PARTY DELEGATION:** All-party delegation led by BJP MP Baijayant Panda today met with External Affairs Minister Dr. S. Jaishankar after returning to New Delhi today. As part of India’s ongoing efforts under Operation Sindoor and

its resolute stand against terrorism, the delegation has successfully concluded its visits to Algeria, Saudi Arabia, Kuwait, and Bahrain. Talking to the media after meeting with Dr Jaishankar, diplomat Harsh Vardhan Shringla, who is also a member of the delegation said that the delegation provided their feedback and inputs to the Minister. NSD (URDU)

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 3rd JUNE, 2025**
**SDP:HR (Released at 16:35) PAGE NO: 04**

**HEADLINES**

1. The 2nd phase of Revenue Sadassu (Revenue Meetings) begins across the State today. Deputy Chief Minister Bhatti Vikramarka formally launches in Khammam district.
2. Tourism minister says State government spent only 10 crore rupees of the total expenditure of 31 crore rupees incurred for the Miss World pageant 2025.
3. Union Coal Mines Minister Kishan Reddy directs officials to immediately resolve problems faced by the people in various slums of Secunderabad Lok Sabha constituency.
4. Indian Premier League (IPL) 2025 is all set to for a final match as Royal Challengers Bengaluru and Punjab Kings will clash for the title at Narendra Modi Stadium in Ahmedabad this evening.

**ORDER**

REVENUE MEETING – JUPALLY (BYTE) – KISHAN – URBAN ADDA – DRI -

**BREAK**

KVK- – ALL PARTY DELEGATION – MIM – COACH - WEATHER – IPL – MBBS - OTHER ITEMS IF ANY...

**MBBS:**The Supreme Court has issued notices to the Telangana government in response to interim applications filed by several students seeking the benefit of the local quota in MBBS admissions. The court, comprising Justice PK Mishra and Justice AG Masih, directed the State to respond within four weeks during a hearing held yesterday. According to the rule, only those who studied continuously in Telangana for four years prior to NEET are considered local. As a result, even students who completed grades 1 to 10 in Telangana but pursued grades 11 and 12 in another State were excluded from the local quota. DESK 8